సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 25, మార్చి 2025 పేజీలు - 8

### రైతులు ఎప్పుడు వరి పంట వేయకుండా...

# ప్రత్యామ్నాయ పంటలు వేయాలి

### రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమా శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

రైతులు ఎల్లప్పుడూ వరినే వేయకుండా ప్రత్యామ్నాయ పంటలు వేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. వరిలో సన్నధాన్యాన్ని ఎక్కువగా పండించాలని చెప్పారు. ఈ ఉగాది నుండి రాష్ట్ర ప్రభుత్వం చౌకధర దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నదని, హుజూర్నగర్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని వెల్లడించారు. వచ్చే సంవత్సరం సన్నధాన్యాన్ని అధిక మొత్తంలో పండించాలని ఆయన రైతులకు సూచించారు. సోమవారం నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రబీ దాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత సంవత్సరం తిప్పర్తి పిఎసిఎస్ ద్వారా సుమారు 75000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రప్రభుత్వం సన్న ధాన్యం పండించిన రైతులకు 2320 రూపాయల మద్దతు ధరతో పాటు, 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని చెప్పారు. కాలువలు మరమ్మతు చేయించడం, నాగార్జునసాగర్ తో పాటు, ఉదయ సముద్రం ద్వారా 2 పంటలకు నీరు విడుదల చేయడం వల్ల సాగునీటి విస్తీర్ణం పెరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల లోపు రుణమాఫీ చేసిందని, ప్రత్యేకించి తిప్పర్తి జంక్షన్‌ను అభివృద్ధి చేయడంతో పాటు, రోడ్లు చేపట్టడం మిగతా 2లో

# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పని చేయాలి

### పోలీసులు గ్రీవెన్స్ డేలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండ జిల్లా బ్యూరో**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని మిగతా 2లో

# ధాన్యం కొనుగోలులో నల్గొండ జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచేందుకు కృషి చేస్తాం

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

సోమవారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఆర్జాలభావి వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం రైతులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ రైతులు రబీ ధాన్యాన్ని శుభ్రం చేసి, ఆరబెట్టి తేమను పరీక్షించుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యానికి ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసిందని, అంతేకాక సన్నధాన్యం పండించిన రైతులకు క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ధాన్యం సేకరణ, కొనుగోలులో రైతులు, పిఎసిఎస్‌లు, ఐకెపి కేంద్రాలు ప్రభుత్వానికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ రబిలో జిల్లాలో 375 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని అవసరమైతే ధాన్యం రాకను బట్టి కొనుగోలు కేంద్రాలను పెంచుతామన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ప్రత్యేకించి ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీరు, ఓఆర్ఎస్ పాకెట్లు



ఏర్పాటు చేయాలని, తాటి మట్టలతో నీడను ఏర్పాటు చేయాలన్నారు. మిల్లర్లు న్యాయంగా వ్యాపారం చేయాలని, తప్పులు చేయవద్దని, తేమ పేరుతో అనవసరంగా



రైతులను ఇబ్బందులు చేయవద్దని,లేదంటే తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యానికి ప్రోత్సాహం ఇవ్వడంలో మిగతా 2లో

# ప్రతి కేసులోనూ నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి

### - జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐ.పి.యస్




**నల్గొండ జిల్లా బ్యూరో**

కోర్టు కేసులలో శిక్షల శాతాన్ని పెంచడం, తప్పు చేసిన నిందితులకు శిక్ష పడే విధంగా చేసినప్పుడే నేరాలు తగ్గుముఖం పడతాయనీ ఇందుకు గాను ప్రతి కేసులో నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని జిల్లా యస్.పి గారు అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ లకు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్‌లకి సోమవారం ఏర్పాటు చేసిన అభినందన సభ సమా వేశంలో మాట్లాడుతూ ప్రతి కేసుల్లో నిందితులకు దోషులుగా నిరూపించి శిక్షలు పడేలా పని చేయాలని అన్నారు. కోర్టు అధికారులు, ప్రాసిక్యూటర్ల సమన్వయంతో న్యాయ సలహాలు ఆడిగి పని చేయలని అన్నారు. మిగతా 2లో

# వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించండి

### - అదనపు కలెక్టర్ వీరారెడ్డి

భువనగిరి, మేజర్‌న్యూస్ : వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అర్జీలను స్వీకరించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి మిగతా 2లో



# కోదండ రామాలయం చైర్మన్‌గా గంగిరెడ్డి అచ్చిరెడ్డి



చిలుకూరు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని పురాతన శ్రీ కోదండ రామాలయం నూతనంగా ఏర్పడ్డ కమిటీని దేవాదాయ ధర్మాదాయ అధికారులు నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ వారిని ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్‌గా గంగిరెడ్డి అచ్చిరెడ్డి సభ్యులుగా సాగి గణేష్, బాలబోయిన వెంకన్న, కే.సంధ్య, ఎస్.రామిరెడ్డితో పాటు అర్చకులుగా పృథ్విని నియమించారు. మిర్యాలగూడ డివిజన్ ఇన్స్‌పెక్టర్ ఏడుకొండలు, ఈవో మృత్యుంజయ, శాస్త్రి, నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచేందుకు కృషి చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

భాగంగా 500 రూపాయలు బోనస్ ఇస్తున్నదని, ఉగాది నుండి ఉమ్మడి నల్గొండ జిల్లా హుజూర్నగర్ నుండి రేషన్ కార్డుదారులకు సన్నబియ్యాన్ని ఇచ్చే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని, గతంలో ధాన్యం రీసైకిలింగ్ అయ్యే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఏ ఎం ఆర్ పి ఉదయ సముద్రం ద్వారా సాగు నీరు అందించామని, దీనివల్ల ఈ సంవత్సరం లక్ష ఎకరాల ఆయకట్టు పెరిగిందని, ఎల్లారెడ్డిగూడెం వరకు సాగునీరు అందిస్తున్నామని, శ్రీశైలం హైడెల్ ప్రాజెక్టు ద్వారా ఏఎమ్ఆర్పి నుండి నీరు తీసుకురానున్నామని ఆయన తెలిపారు. బ్రాహ్మణ వెల్లేముల పూర్తి చేయడం ద్వారా మర్రిగూడెం చెరువుకు నీళ్లు ఇస్తామని, కాలువల ద్వారా నీరు అందించేందుకు భూసేకరణ పూర్తి చేయడం జరిగిందని, బ్రాహ్మణ వెల్లేముల ద్వారా కట్టంగూరు, నార్కెట్ పల్లి, మునుగోడులో రానున్న మూడు, నాలుగు నెలల్లో కాలువలు పూర్తయితే లక్ష ఎకరాలకు నీరు రానుందని తెలిపారు. ఎస్ఎల్బీసీ సొరంగం పనులను పూర్తి చేస్తామని, ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని ఆయన చెప్పారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు ధాన్యాన్ని ధృవీకరించాలని, దొడ్డు, సన్న ధాన్యాన్ని వేరువేరుగా నింపాలని, ధాన్యం కొనుగోలుకు ఫ్లయింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ స్క్వాడ్స్ ఎప్పుడు అందుబాటులో ఉండాలని తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి రెండు సీజన్లకు సాగునీరు అందించడం వలన లక్ష ఎకరాలయకట్టు పెరిగిందని, ధాన్యం రాకను బట్టి అవసరమైతే కోనుగోలు కేంద్రాలు పెంచుతామన్నారు. గత సంవత్సరం సన్న బియ్యం 45 వేల మెట్రిక్ టన్నుల దాన్యం పండించిన రైతులకు 22 కోట్ల రూపాయల బోనస్ చెల్లించడం జరిగిందని, వచ్చే సంవత్సరం ఇంకా ఎక్కువమంది సన్న ధాన్యం పండించడంపై దృష్టి సారించాలన్నారు. డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస రెడ్డి, పి ఏ సి ఎస్ చైర్మన్ నాగరత్నం రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్,అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి హరీష్, తదితరులు మాట్లాడారు. కాగా ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శేఖర్ రెడ్డి,డిసిఓ. పత్యా నాయక్, మార్కెటింగ్ ఏ డి ఛాయాదేవి ,ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కేసులోనూ నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

కేసు తుది దశలో సాక్షులను, నిందితులను, బాధితులను సమయానికి కోర్టులో హాజరు పరిచేలా చూసుకోవాలని అన్నారు. నేరస్తులకు శిక్షలు పడేలా పని చేయడంలో సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారితో పాటు కోర్టు డ్యూటీ సిబ్బందికి చాలా బాధ్యత ఉంటుందని చెప్పారు. కోర్టు కేసుల్లో నిందితులకు శిక్షలు పడినప్పుడే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని, తద్వారా ప్రజలకు పోలీస్ శాఖపై మరింత గౌరవం, నమ్మకం పెరుగుతుందని అన్నారు. నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన ప్రాసిక్యూటర్‌లకుకోర్టు డ్యూటీ అధికారులకు జిల్లా యస్.పి అభిందినందించి ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు,పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లు శ్రీవాణి, అఖిల, వెంకటేశ్వర్లు, జవహర్ లాల్, రంజిత్ కుమార్, డిసిఆర్బి సిఐ శ్రీను నాయక్, కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటలు వేయాలి

(మొదటిపేజీ తరువాయి)

జరిగిందన్నారు. జిల్లాలోని ప్రజల సమస్యలను తీర్చేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడమే కాకుండా, జిల్లా కలెక్టర్ ప్రత్యేకించి వయో వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేక ప్రజావాణి నిర్వహిస్తున్నారని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని తూర్పారబట్టే యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు,అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని, రైతులు నాణ్యతా ప్రమాణాలతో ధాన్యాన్ని తీసుకు రావాలని కోరారు. ఎస్ఎల్బీసీ సొరంగం పనులను ప్రారంభించి పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ధాన్యాన్ని ఆరబెట్టి, శుభ్రం చేసుకుని కొనుగోలు కేంద్రాలకు తేవాలని రైతులకు సూచించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్లు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే జిల్లా పౌరసరఫరాల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల విభాగానికి తెలియజేయాలన్నారు. ధాన్యం కొనుగోలులో అక్రమాలను అరికట్టేందుకు ఇంటిగ్రేటెడ్ ఫ్లయింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు సన్నధాన్యం పండించడంపై దృష్టి పెట్టాలని కోరారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, తదితరులు మాట్లాడారు. డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ హరీష్, మార్కెటింగ్ ఏడి ఛాయాదేవి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకొని యువకుడు మృతి



మోతె, మేజర్‌న్యూస్ : మోతె మండల పరిధిలోని గోల్ తండా గ్రామానికి చెందిన ధరావత్ సైదులు ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే ధరావత్ మ్యాంగా సామ్య వయసు (50) కుమారుడైన ధరావత్ సైదులు వయసు(26) కులము లంబాడి చివ్వెంల మండలము చుంగల్ తండా గ్రామానికి ఇంద్రజతో వివాహం జరిగింది.వారి వైవాహిక జీవితంలో ఒక కుమారుడు కుమార్తె విజయ వయస్సు(5) అన్వేక వయస్సు(3)సుమారు9 నెలల క్రితం ఆమె తన పిల్లలతో కలిసి తన తల్లి ఇంటికి వెళ్ళింది.సైదులు మద్యానికి బానిస అయ్యా.22వ తారీకు రాత్రి 8 గంటలకు తన భార్య గ్రామానికి వెళ్లాలని తన తల్లి దగ్గర కొంత డబ్బులు తీసుకొని బయటకు వెళ్ళాడు.మరుసటి రోజు 23 తారీకున సైదులు మృతి చెందాడు అని బుర్కచర్ల గ్రామస్తుడు నిమ్మర బోయిన వీరయ్యతల్లిదండ్రులకు సమాచారం అందించగా వెంటనే మృతి చెందిన ప్రదేశానికి బాయి ఒడ్డున మృతదేహం చూడగా సైదులునోరు కండ్లు చెవులు శరీరంపై గాయాలు ఉండటంతో తల్లిదండ్రులు బంధువులు అనుమానాలు ఏమీ లేవని చెప్పడంతో వారి నిర్ణయం మేరకు మోతె ఎస్సై యాదవేందర్ రెడ్డి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయటం జరిగిందిని తెలిపారు.

# మొబైల్స్, ఎలక్ట్రానిక్స్ అసోషియేషన్ అధ్యక్షుడిగా గడ్డి దిలీప్

తిరుమలగిరి మేజర్ న్యూస్ : తిరుమలగిరి మండలంలోని మొబైల్స్, ఎలక్ట్రానిక్ షాప్‌ల యజమానులు నూతన అసోషియేషన్ ఏర్పాటు చేశారు. ఈ అసోషియేషన్ అధ్యక్షులుగా గడ్డి దిలీప్, ఉపాధ్యక్షులు నగేష్, ప్రధాన కార్యదర్శి గణేష్, కోశాధికారి విజయ్‌కుమార్‌లతో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మొబైల్స్, ఎలక్ట్రానిక్స్ షాప్ యజమానులు పాల్గొన్నారు.

# వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించండి

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 57అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 43, మున్సిపాలిటీ 3, జిల్లా పంచాయతీ శాఖ 3, గ్రామీణాభివృద్ధి శాఖ 2,దేవాదాయ శాఖ, సంక్షేమ, లేబర్, వ్యవసాయ, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్‌లకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పని చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు.

# రాజీవ్‌యువ వికాసం పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి

## సుంకరి ఉపేందర్ వర్మ



చివ్వెంల, మేజర్‌న్యూస్ : రాజీవ్‌యువ వికాసం పథకాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చివ్వెంల మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు సుంకరి ఉపేందర్ వర్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో నిరుద్యోగ యువత కోసం సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ కొత్త పథకాన్ని ప్రారంభించడం హర్షణీయమన్నారు. సుమారు 6000 కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని మార్చి 17న సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభించారన్నారు. ఈ పథకం కింద సుమారు 5లక్షల నిరుద్యోగులకు లబ్ది చేకూరుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బిసి, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఈ పథకం కింద నాలుగు లక్షల రూపాయలు ఇవ్వనున్నదని అన్నారు. ప్రతి ఒక్క నిరుద్యోగ యువకులు ఏప్రిల్ 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. తీసుకున్న లోన్ మొత్తాన్ని బట్టి 60 నుండి 80 శాతం వరకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్నారు. నిరుద్యోగుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# అలరించిన సినీ స్వరాభిషేకం

మిర్యాలగూడటౌన్,మేజర్ న్యూస్ః పట్టణంలో నూతన ఒరవడిలో కొత్త కొత్త కళకారులు పరిశీలించాలనే ఉద్దేశంతో ఇప్పటికే 8 సార్లు సినీ స్వరాభిషేకం నిర్వహించినట్లు మిర్యాలగూడ కళావేదిక నిర్వాహకులు తెలిపారు. సోమవారం పట్టణంలోని శాంతినగర్‌లో గల శ్రీసీతారామాంజ నేయ స్వామి ఆలయంలో దేవాలయ కమిటీ సహాయ సహకారాలతో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని సినీ స్వరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి గాయకులు హజరై ఘంటసాల, యేసుదాసు, బాలసుబ్రహ్మణ్యం పాటలు పాడి ప్రేక్షకులను అలరించారు. ఈ సంద ర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ మిర్యాలగూడ కళాకారులకు నిలయమని, కళాకారుల అభివృద్ధి కోసం భవిష్యత్తులో కూడా సహాయ సహాకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఏలె సత్యనారాయణ, సత్యనారాయణచారి, శ్రీనివాసచారి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్న పలువురు నాయకులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరు ముత్యాలమ్మ తల్లి అనుగ్రహం పొందాలని దేవరకొండ మాజీ శాసన సభ్యులు, నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం చింతపల్లి మండలం కుర్మేడు గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి బ్రహ్మోత్సవాలలో మాజీ ఎమ్మెల్యే రమావత్ .రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వంలో ఆలయాలకు మహర్దశ వచ్చిందని ఆయన అన్నారు. సనాతన హిందూ ధర్మరక్ష పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ విశేష కృషి చేసారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి కోసం, పునర్నిర్మాణం కోసం బిఆర్ఎస్ సర్కారు కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, కుర్మేడు గ్రామ మాజీ ఎంపీటీసీ కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, కుర్మేడు పి.ఏ.సి.యస్ డైరెక్టర్ అండేకార్ అశోక్, చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, బిఆర్ఎస్ నాయకులు ఉజ్జిని విద్య సాగర్ రావు, దండేటికార్, ప్రసాద్, యాసాని రాజవర్ధన్ రెడ్డి, నాదిరి శ్రీశైలం, బాదేపల్లి పులిరాజు గౌడ్, ఆకుతోట. నర్సింహా, సిమర్ల శ్రీను యాదవ్, ఆరెకంటి మురళి, పందుల సత్తయ్య, కుంభం రామకృష్ణ, రవి, బొడ్డు శివ, సమీర్, సందీప్, ఇంద్రకంటి మహేష్, కుర్మేటి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ అనుగ్రహం ప్రతి ఒక్కరి పైన ఉండాలని కాంగ్రెస్ పార్టీ



మండల అధ్యక్షుడు అంగరేకుల నాగభూషణం అన్నారు. ఈరోజు సోమవారం కురుమేడు గ్రామంలోని ముత్యాలమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కురుమేడు మాజీ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం, చిక్కొండ సాయిరాం, కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సిరెడ్డి, శేఖర్ గౌడ్, మాస భాస్కర్, కేతావత్ కిషన్, కురుమేడు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం అందచేత

మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః పట్టణానికి చెందిన సలీమా భర్త చోటమియా ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న 2005-2006 పూర్వ విద్యార్థులందరూ కలసి రూ.30 వేలను స్నేహితురాలైన సలీమాకు ఆర్థిక సహాయం అందచేసి మనోధైర్యం కల్పించి అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో అలివేలు,సరిత, ధనమ్మ, రఫియా, శ్రీలత, సత్యనారాయణ, ఆంజనేయులు, ఉపేందర్, సైదులు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



# శ్రీ గట్టు లక్ష్మీ మైసమ్మ దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం చింతపల్లిలోని సాగర్ హైవేపై ఉన్న శ్రీ గట్టు లక్ష్మీ మైసమ్మ మాత దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. మాజీ జెడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, శేఖర్ రెడ్డి ,బిఆర్ఎస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ పూజారి గండికోట చంద్రశేఖర్ పీఠాధిపతులు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి గండికోట చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరము అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు, ప్రత్యేక అభిషేకాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పూజా కార్యక్రమాలు మూడు రోజులు ఉంటాయని తెలిపారు.

# మహిళా రైతులకు 50 శాతం రాయితిపై వ్యవసాయ పనిముట్లు

## మండల వ్యవసాయాధికారిణి రహణ



డిండి,మేజర్‌న్యూస్; తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయాంత్రికరణ పేరుతో మహిళా రైతులకు వ్యవసాయ పనిముట్లను 50 శాతం రాయితిపై ఇవ్వడానికి సిద్ధంగా వుందని ఆ ఆవకాశాన్ని మండల పరదిలోని మహిళా రైతులు సద్వినియోగం చేసుకొవాలని మండల వ్యవసాయాధికారిణి యస్.కె. రహణ కోరారు. ఆమే సోమవారం స్తానికంగా పత్రికలకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఆశక్తి కల్గిన మహిళా రైతులు తమ తమ పట్టా పాస్ పుస్తకాల , ఆదార్ కార్డు, ట్రాకటర్ ఆర్.సి జిరాక్స్ కాపీలు, పాస్‌పోటో తో జతచేస్తు ధరకాస్తు చేసుకోవాలని కోరారు. పట్టాదారు పాస్ పుస్తకం మహిళా రైతు పేరుమీదనే వుండాలని గుర్తుచేశారు. అందుబాలులో వున్న ట్రాక్టర్ పనిముట్లు; చేతిపంపు ప్రేయర్ జనరల్ 6, ఎస్సి 2. పవర్‌నాన్ సాక్ సేకపయర్ జనరల్ 6. ఎస్సి- 1. రోటవేటర్ జనరల్ 4, ఎస్సి 1. సీడ్‌కమ్ పెర్టిలైజర్ డ్రీల్ జనరల్ 1, ఎస్సి 1. డిస్క్ హరొకల్టివేటర్ జనరల్ 4, ఎస్సి 1. బండ్‌పార్మర్ జనరల్ 1, పవర్ టిల్లర్ జనరల్ 1 ఎస్సి 1. పూర్తి వివరాలకు మండల వ్యవసాయా. దికారి కార్యలయంలో సంప్రదించవలసిందిగా ఆమే కోరారు. రైతులు సకాలంలో ధరాకాస్తులు చేసుకుని ప్రభుత్వం కల్పించిన సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### 15 మంది వ్యవసాయ కార్మికుల ప్రాణాలు పోవడానికి కారణమైన నిందితులకు

# పదేళ్లు కఠిన కారాగార శిక్ష

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో గతంలో వ్యవసాయ పనుల నిమిత్తం కూలీలను తరలించే క్రమంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడం వల్ల ట్రాక్టర్‌లో ఉన్న వ్యవసాయ కూలీలు ప్రమాదవశాత్తు మూసీ నది కాలువలో నీటిలో మునిగి 15 మంది కూలీలు చనిపోయారు అంతేకాకుండా 17 మంది క్షతగాత్రులుగా కావడానికి కారణమైన ఆలూరి వెంకట్ నారాయణకు, ధూళిపాళ నాగేశ్వరరావు వీరికి ఎస్సీ ఎస్టీ కోర్టు దోషులుగా నిర్ధారించి పది సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధించడమే కాకుండా, ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయలు జరిమానా విధించడం జరిగింది ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్.అఖిల, వాదోపనాలు విని వారికి సరైన శిక్ష విధించినందుకు పబ్లిక్ పాసిక్యూటర్ అఖిలకు వ్యవసాయ కార్మికుల కుటుంబాలు అభినందనలు తెలియజేశారు.

# 27న ఉపాదిహామి పనులపై భహిరంగ విచారణ

## ఎమ్‌పి.డి.ఓ యస్.పి.వెంకన్న

డిండి,మేజర్‌న్యూస్; మహాత్మగాంది జాతీయ గ్రామీణ ఉపాది హామి పథకం లో భాగంగా మండల పరదిలోని 38 గ్రామ పంచాయితీల పరిదిలో 1-4-2023 నుండి 31-4-2024 వరకు జర్గిన ఉపాదిహామి పనులపై సామాజిక తనిఖి విభాగం ఆద్వర్యంలో 27-3-2025 న ప్రజా వేదికలో భహిరంగ విచారణ కార్యక్రమం నిర్వహించబడునని మండల అభివృద్ధి అదికారి యస్.పి. వెంకన్న సోమవారం ఓ ప్రకటలన ప్రతికలకు విడుదల చేశారు . తేది 17 -3-2025 నుండి 26-3-2025 వరకు 14 వ విడత సామాజిక తనికి నిర్వహిస్తున్నారని , మండల వ్యాపితంగా చేపట్టిన పనులపై, వేతన చేల్లింపులపై తేది 27-3-2025న ఉదయం 10 గం॥లకు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రజా వేదికలో భహిరంగ విచారణ చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజా ప్రతినిదులు, అధికారులు , ఆయా గ్రామాల లభిద్దారులు సకాలంలో ప్రజా వేదిక కార్యక్రమానికి హాజరుకాగలరని ఆయన కోరారు.

# క్షయరహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః క్షయ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిహెచ్‌ఎసి వైద్యాధికారి డాక్టర్ యశ్వంత్ అన్నారు. ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం మండల పరిధిలోని లింగగిరి పిహెచ్‌సి ఆవరణలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వరాలకు మంచి దగ్గు మించి ఉన్న, రాత్రివేళలో జ్వరం, బరువు తగ్గడం, కళ్లల్లో రక్తజీరలు కనపడినట్లయితే క్షయ వ్యాధిగా అనుమానించి వెంటనే పరీక్ష చేయించు కోవాలన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయినట్లయితే రోగికి ఉచితంగా మందులు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పిహెచ్‌ఎన్ నూర్జహాన్ భేగం, సూపర్‌వైజర్ పద్మ, ఎల్‌టి రమేష్, మరియమ్మ, యరగాని శివ, ఫార్మాసిస్ట్ సంతోషి,ఏఎన్‌ఎం లలిత, ప్రశాంతి,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్‌నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

హుజూర్‌నగర్‌రూరల్ ,మేజర్‌న్యూస్ః సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సిఐ చరమందరాజు,ఎస్ఐ ముత్తయ్య అన్నారు. జిల్లా ఎస్పీ కె.నరసింహా ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని గ్రీన్‌ఉడ్ పాఠశాలలో సైబర్ నేరాలపై, ఆన్‌లైన్ బెట్టింగ్, గంజాయి,మత్తు పదార్థాలపై పోలీస్ కళాబృందంచే విద్యార్థులకు అవగాహ న కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ ముత్తయ్య మాట్లాడుతూ జిల్లా ఎస్పి కె. నరసింహా ఆధ్వర్యంలో పై అంశాలపై పటిష్ఠంగా పనిచేస్తున్నామన్నారు. యువతీ యువకులు ఇంటర్‌నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సైబర్ మోసగాళ్ల వలన మోసాలకు గురికావ ద్దని, బ్యాంకు ఖాతా, ఏటిఎం కార్డు వివరాలు ఇతరులకు తెలపవద్దని, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావద్దన్నారు. మెస్‌జ్‌లలో వచ్చే బ్లూలింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని కోరినారు. సైబర్ నేరాలపై 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. రోడ్డు నియమనిబంధనలు పాటించాలని, అతివేగంగా ప్రయాణించవద్దన్నారు. వ్యక్తిగత సమాచారం,బ్యాంకు వివరాలు,ఏటిఎం పిన్‌నెంబర్లు,సోషల్ మీడియాలో బహిర్గతం చేయ వద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపిలుగా పెట్టు కోవద్దని విద్యార్థులకు సూచించారు. యువత చెడు వ్యసనాల భారినపడి జీవితాలను నాశనం చేసుకో వద్దన్నారు. యువత్ లోన్‌యాప్‌లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు బలమైన పాస్‌వర్డ్‌లు పెట్టుకోవాలన్నారు. పోలీస్ కళాబృందం వారు చక్కటి సాంస్కృతిక పాటలతో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రీన్ ఉడ్ పాఠశాల ప్రిన్సిపల్ తుమ్మా మర్రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ మారయ్య,హెడ్ కానిస్టేబుల్ రాములునాయక్, కానిస్టేబుల్ జహీరుద్దీన్, వినోద్, ఉపేంద ర్,హోంగార్డు విజయ్, పోలీస్ కళాబృందం ఇంచార్జి యల్లయ్య, గోపయ్య, గురులింగం, ఈశ్వరచారి, కృష్ణ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మేకల నాగిరెడ్డికి నివాళు లర్పించిన పలువురు నాయకులు



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం వద్దిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల నాగిరెడ్డి, మృతి చెందగా వారి ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన మండల పార్టీ అధ్యక్షులు నాగులవంచ తిరుపతి రావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగిరెడ్డి సేవలను కొనియాడారు, నాగిరెడ్డి, మృతి చెందడం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని తెలిపారు. ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడు మేకల నాగిరెడ్డి సోమవారం తెల్లవారుజామున



అకాల మరణం చెందిన విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి వద్దిరెడ్డిగూడెం గ్రామానికి వెళ్లి మేకల నాగిరెడ్డి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మేకల నాగిరెడ్డి అకాల మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేక రఘుపతి రెడ్డి, వేముల యాదయ్య, నాగార్జునా చారి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆర్డీవోకి వినతి



కోదాడ, మేజర్‌న్యూస్ : రైతులు పండించిన రబీ పంటకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు కేంద్రాలు తక్షణమే ఏర్పాటు చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో సూర్యనారాయణకు సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ ఇప్పటికే 10 శాతం పంట పొలాలను రైతులు కోసుకున్నారని, ఇంకా పది రోజులలో 70% పంటలు కోతకు వస్తాయని వాటిని కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో దళారులు రైతుల వద్ద నుండి దండుకుంటున్నారని అన్నారు. దళారులు రైతుల వద్ద నుండి వడ్లను ఎక్కువ కేజీలు వేసుకుంటున్నారని వాటిని నియంత్రించాలని అన్నారు. తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, కిసాన్ మోర్చా అధ్యక్షులు వేలువోలు చిట్టిబాబు, రైతులు కనగాల శేషగిరి కనగాల పుల్లారావు, మల్లెబోయిన వెంకటేష్ బాబు, సామినేని రమేష్, వంకాయలపాటి లక్ష్మయ్య, సజ్జ వెంకటేశ్వరరావు, వంకాయలపాటి లక్ష్మయ్య, వై రామ్మూర్తి, జి.నాగభూషణం, టీవీ గిరి, నవీన్ తదితరు రైతులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు ప్రారంభించిన సిహెచ్ఎల్ఎన్ రెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరంగాపురంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు రంజాన్ మాసంలో ఒక్కపొద్దున్న ముస్లిం సోదరుల కోసం ఏర్పాటుచేసిన సోమవారం ఇఫ్తార్ విందు టిపిసిసి డెలిగేట్ లక్ష్మీ నారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ కోటి రెడ్డి, యాదగిరి యూత్ అధ్యక్షుడు డేగ శ్రీధర్, కొండల్ రెడ్డి, కందుల వెంకటేశ్వరరావు, శివయ్య, ముస్తఫా, వెంకట రెడ్డి, దావల్, చైతన్య, శోభన్, సైదిరెడ్డి, బిక్కిం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సోమవారం శ్రీరంగాపురంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న టిపిసిసి డెలిగేట్ లక్ష్మీ నారాయణ రెడ్డి, కౌన్సిలర్స్ కోటి రెడ్డి, యాదగిరి, యూత్ అధ్యక్షుడు డేగ శ్రీధర్, కొండల్ రెడ్డి, కందుల వెంకటేశ్వరరావు, శివయ్య, ముస్తఫా, వెంకట రెడ్డి, దావల్ చైతన్య శోభన్ సైదిరెడ్డి, బిక్కిం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ యాదవ సంఘం నాయకులు

## గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



హాలియా, మేజర్‌న్యూస్ : గంగమ్మ తల్లి జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ నల్గొండ జిల్లా యువజన కాంగ్రెష్ పార్టీ నాయకులు, జిల్లా యాదవ సంఘం నాయకులు గౌని రాజారమేష్ యాదవ్. తిరుమలగిరి మండలం తేట్టెకుంట గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గంగమ్మ తల్లి జాతరకు పిల్లి రవి ఆహ్వానం మేరకు జాతరలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా యాదవ సంఘం నాయకులు గౌని రాజారమేష్ యాదవ్. ఈ సందర్భంగా గౌని రాజా రమేష్ యాదవ్ మాట్లాడుతూ అమ్మ వారి ఆశీర్వాదంతో గ్రామ ప్రజలు ఆయురారోగ్యలతో పాడి పంటలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు బూడిద గోవింద్, కసిరెడ్డి నరేష్, పంగ లక్ష్మణ్, పిల్లి వెంకట్ యాదవ్, ఉగ్గిడి అంజి యాదవ్, పడిశాల సైదులు, పిల్లి యాదగిరి, సైదులు, గోగు శంకర్, రవీందర్ రెడ్డి, జలా రాజు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో

# కన్షీరామ్ జయంతి సభ



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియ పట్టణంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసి, ధర్మ సమాజ్ పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కాన్షీరాం జయంతి సభకు ముఖ్య అతిథిగా హాజరైన ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.విశారదన్ మహారాజ్, హాలియా బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# చక్రయ్య కుటుంబాన్ని పరామర్శించిన నాగం సుధాకర్ రెడ్డి దంపతులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఇటీవల హత్యకు గురైన మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెంచు చక్రయ్య గౌడ్ కుటుంబాన్ని పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి దంపతులు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడు చక్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ చక్రయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చక్రయ్య చేసిన కృషి వెలకట్టలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తొణుకునూరి సైదులు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఉప్పుల పాపయ్య, డిసిసి కార్యదర్శులు కళ్లెం కృష్ణారెడ్డి, గుగులోత్ కృష్ణా నాయక్, జిల్లా నాయకులు దరిపెల్లి వీరన్న, సేవాదళ్ మండల అధ్యక్షులు నెల్లుట్ల మహేష్, మండల నాయకులు జటంగి గణేష్ యాదవ్, గుణగంటి వెంకన్న, అనంతుల శ్రీను, మేడిపల్లి అశోక్, బద్దం ప్రశాంత్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ జహంగీర్, ఫజ్జుల్లా, పాల్వాయి పరశు రాములు, మట్టపల్లి లింగేష్, పాల్వాయి కార్తిక్, బత్తిని మురళి, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతతో కూడిన జాతీయ రహదారిని నిర్మాణం చేయాలి

## – ఏఐవైఎఫ్ డిమాండ్

వలిగొండ, మేజర్‌న్యూస్ : అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో



జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రెవేన్యూ వీరారెడ్డికి మెమోరాండం అందజేసి వలిగొండ నుండి తొర్రూరు వరకు 69 కిలోమీటర్ల పొడవున రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న 930, జాతీయ రహదారి పనుల నాణ్యత లోపాల పై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి. వలిగొండ నుండి తొర్రూరు వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులలో నాణ్యత నైపుణ్యత లేని విధంగా రోడ్డు పనులు జరుగుతున్నాయి చాలా చోట్ల రోడ్డు బీటలు భారీ ఉన్నాయి, డ్రైనేజీ పూర్తిగా నీరు నిండి అనేక చోట్ల దుర్వాసన వస్తుంది. వర్షపు నీరు వెళ్లేచోట మోరీలు, బ్రిడ్జి లు వెయ్యకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫుట్ పాతులపై వేసిన పెంకులు ఊడిపోవడమే కాకుండ మనుషులు నడుచుకుంటూ వెళ్లినా కూడా అవి పగిలిపోతున్నాయి. ఇలా నాణ్యతలేని క్వాలిటీ లేని వస్తువులని నిర్మాణంలో వినియోగిస్తున్నారు. రోడ్డు పనులు జరుగుతున్న సందర్భంగా ఎలాంటి ప్రమాద సూచిక బోర్డులను పెట్టకుండా రోడ్డు పనులు చేస్తున్నారు వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు పడవలసి వస్తున్నది. అనేక చోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయి అయిన కాంట్రాక్టర్ ఏమాత్రం పట్టించుకోవడం లేదు. వెంటనే వి డి బికన్స్ట్రక్షన్ కంపెనీ పై అధికారులు చర్యలు తీసుకొని నాణ్యతతో కూడిన రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు అనంతరం జిల్లా ఆదన కలెక్టర్ వీరారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏషాల అశోక్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్ పాల్గొన్నారు.

# కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం





చిలుకూరు, మేజర్‌న్యూస్ : చిలుకూరు మండల కేంద్రంలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పై టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేశారని నిరసన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో చిలుకూరు బస్టాండ్ సెంటర్లో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాళేశ్వరం కుంగిపోవడం వలనే సూర్యాపేటలో పంటలు ఎండిపోతున్నాయని కాళేశ్వరం బ్యారేజ్ డ్యామేజ్ కాకుండా ఉంటే నీళ్లు పుష్కలంగా నిల్వ ఉంచి సూర్యాపేట జిల్లా మొత్తానికి నీటి కొరతే లేకుండా ఉండేదని లక్షల కోట్లు మింగి కాంగ్రెస్ పై బురద చల్లుతున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కేత వెంకటేశ్వర్లు జిల్లా ప్రధాన కార్యదర్శి రాయబారపు వెంకటేశ్వర్లు మండల ప్రధాన కార్యదర్శి పెంద్రాతి హనుమంతరావు మాజీ జడ్పీటీసీ నాగేంద్రబాబు, మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకటరెడ్డి, చిలుకూరు మాజీ సర్పంచ్ కొడారు బాబు, గంగిరెడ్డి నాగిరెడ్డి, కొల్లు నాగయ్య, రామాపురం మాజీ సర్పంచ్ మీసాల గంగా లింగయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు సత్యనారాయణ, షేక్ హస్నా పలువురు నాయకులు ఇరు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణకు రూ.50 వేలు చేయూతనిచ్చిన ఎమ్మెల్యే

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామంలో ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ 50వేల రూపాయలు ఆర్థిక సాయం చేసి విగ్రహ ఆవిష్కరణకు చేయూతనిచ్చారు.సోమవారం గ్రామానికి చెందిన నాయకులు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే సామేలును హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవగా వారు గ్రామస్తులకు 50వేల రూపాయలు అందజేసినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన చూడి భద్రారెడ్డి సులోచనమ్మ ల కుమారుడు డాక్టర్ శేఖర్ రెడ్డి అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు 50వేల రూపాయలు విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పాండవుల లింగయ్య, సీనియర్ నాయకులు రాచకొండ అయోధ్య,నాయకులు గంట మల్సూర్, యూత్ అధ్యక్షుడు గంట నరేష్, మేడి హరికృష్ణ, మేడి నరేష్, గంట లింగరాజు, మేడి నాగరాజు,గంట గోపయ్య, వీరేష్, జలంధర్, విజయ్ తదితరులు ఉన్నారు.





# బిజెపి నూతన గ్రామశాఖ నియామకం



మోతే, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని విబలపురం గ్రామంలో బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుని జిల్లాస్థాయి నాయకులు ఆధ్వర్యంలో ప్రకటించటం జరిగింది. సోమవారం జిల్లా కౌన్సిల్ మెంబర్ బానోత్ శీను, మోతే మండల బిజెపి అధ్యక్షుడు భూక్యా శంకర్ నాయక్ ఆధ్వర్యంలో విలాపురం వేదికగా మైనంపాటి శ్రీనివాస్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షునిగా ప్రకటించటం జరిగింది. నూతన విభలపురం గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ పట్ల బాధ్యతగా పనిచేస్తూ విజయం వైపున పార్టీని ముందుండి నడిపిస్తానన్నారు. కేంద్రంలో ప్రధానమంత్రి మోడీ చేస్తున్న అభివృద్ధికి ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని చెప్పుకొచ్చారు.

# రేపు కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

## సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు



మోతే, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మార్చి 26న సూర్యాపేట కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. సోమవారం మోతే మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని వెంటనే స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. మోతే మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎస్సారెస్పీ పరిధిలో ఎండిపోయిన పంటలకు ఎకరాకు 30 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పింఛన్లు, రుణ మాఫీ, రైతు భరోసా అమలు చేయాలని కోరారు. ఉపాధి హామీ పనులు అన్ని గ్రామాలలో ప్రారంభించి అర్హులైన వారందరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలని కోరారు. అనేక గ్రామాలలో, ఆవాసాలలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని తాగునీటి ఎద్దడి నివారణకు అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు నాగం మల్లయ్య, బానోతు లచ్చిరాం నాయక్, చర్లపల్లి మల్లయ్య, దోసపాటి శ్రీనివాస్,బూడిద లింగయ్య, ప్రజా సంఘాల నాయకులు వెలుగు మధు చేగువేరా, బానోతు వెంకన్న, చెరుకు శ్రీను, బానోత్ రమేష్, శీలం సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ప్రజలకు ఉచిత వైద్యం అందించడమే లయన్స్‌క్లబ్ లక్ష్యం

వేములపల్లి,మేజర్‌న్యూస్ః నిరుపేద ప్రజలకు ఉచిత వైద్యం అందించడమే లయన్స్‌క్లబ్ లక్ష్యమని లయన్స్‌క్లబ్ సభ్యులు అన్నారు. సోమవారం మండలంలోని



రావులపెంట గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆవిరెండ్ల సైదులు సహకారంతో ఉచిత కంటి వైద్య మెగా శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో కంటి సమస్యలతో బాధపడుతున్న 60 మందికి పరీక్షలు నిర్వహించగా, వీరిలో 10మందికి కంటి ఆపరేషన్ నిమిత్తం సూర్యాపేట లయన్స్‌క్లబ్ హాస్పటల్‌లో ఉచితంగా ఆపరేషన్ చేయించనున్నట్లు లయన్స్‌క్లబ్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, డాక్యుమెంట్ సెంటర్లలో

# ధరల పట్టికలు ఏర్పాటు చేయాలి

## - మోత్కూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అధిక వసూళ్లకు పాల్పడుతున్న విషయంపై విచారణ జరపాలి




మోత్కూర్, మేజర్‌న్యూస్ : జిల్లాలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో అవినీతి, అక్రమాలకు తావు లేకుండా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లకు సంబంధించి ప్రభుత్వం నిర్ణయించిన ధరల పట్టికలు ప్రజలకు తెలిసేలా కార్యాలయాలలో, డాక్యుమెంట్ సెంటర్లలో బోర్డులు ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోత్కూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అధిక వసూళ్లకు పాల్పడుతున్న అధికారులపై, డాక్యుమెంట్ రైటర్ల పై విచారణ జరిపించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ధరల పట్టికలు లేకపోవడంతో డాక్యుమెంట్ రైటర్లు, కార్యాలయ సిబ్బంది కుమ్మక్కై ప్రభుత్వానికి చెల్లించ వలసిన రుసుం కంటే ఎక్కువగా ప్రజల వద్ద వసూలు చేస్తూ తమ ఇష్టానుసారంగా అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అవినీతికి పాల్పడే కార్యాలయ సిబ్బంది పై, వారికి సహకరించే డాక్యుమెంట్ రైటర్ల పై అవినీతి నిరోధక శాఖ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహిస్తే కార్యాలయాలలో అవినీతికి చెక్ పడే అవకాశం ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. వేలాది రూపాయలు వేతనాలు తీసుకునే ప్రభుత్వ ఉద్యోగులు తమ వృత్తిలో అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ సామాన్య ప్రజానీకం నుండి లంచాలు తీసుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు యాదయ్య, మెతుకు అంజయ్య పాల్గొన్నారు.

# దేవాలయాలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట

## మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం

చింతపల్లి, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం దేవాలయాలకు పెద్దపీట వేస్తుందని కురుమేడు మాజీ ఎంపీటీసీ, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పు శ్రీశైలం అన్నారు. సోమవారం కురుమేడు గ్రామంలోని ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు అనంతరం గ్రామ ప్రజలు వనవాసానికి వెళ్తారని ఆయన అన్నారు. ఈ పూజా కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాటకొండ .రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ దంపతులు, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు కేతావత్. కిషన్ నాయక్, గోవర్ధన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కురుమేడు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.



# అమరుల త్యాగాలు వృథాకావు



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్‌ః జనం కోసం జీవించి దేశం కోసం మరణించిన అమరుల త్యాగాలు వృధా కావని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు చంద్ర అరుణ అన్నారు. ఆదివారం రాత్రి పట్టణంలో నిర్వహించిన కామ్రేడ్ భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల 94వ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించి పిపైఎల్ జిల్లా నాయకులు వాసా కరుణాకర్ అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1931 మార్చి 23 న ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం చట్ట విరుద్ధంగా ముగ్గురు వ్యక్తులను అర్ధరాత్రి ఉరితీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశభక్తులమని చెప్పుకుంటూ దేశాన్ని హిందూ మతోన్మాద ఫాసిస్ట్ ప్రభుత్వంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మార్చివేసిందన్నారు.దేశంలో మత కలహాలకు దారి సుగమం చేసిందన్నారు. భగత్‌సింగ్,రాజ్‌గురు,సుఖదేవ్‌ల ఉద్యమ స్ఫూర్తితో నేటి యువత కదలాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)మాస్‌లైన్ రాష్ట్ర కమిటీ సభ్యులు హన్మేష్, ఆవుల అశోక్, కొత్తపల్లి రేణుక, కారింగుల వెంకన్న, వాసా పల్లయ్య, పేర్ల నాగయ్య, గొడ్డలి నర్సయ్య, సయ్యద్ హుస్సేన్, ఏర్పుల లక్ష్మయ్య, అంబటి భిక్షం, సయ్యద్, లక్ష్మి,పావని,రేష్మ,శ్యామల,మాలంబి, సత్తమ్మా, విజయ్, రజాక్,సైదులు పాల్గొన్నారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పై నిర్ణయాన్ని వెల్లడించాలి

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్‌ః ఫిరాయింపు ఎమ్మెల్యే అనర్హతపై నిర్ణయాన్ని త్వరగా వెల్లడించాలని బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి నరసింహారావు అన్నారు.సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాలను గౌరవించి, తెలంగాణ ప్రజలు దేవాలయంగా భావించే రాష్ట్ర శాసనసభ కు స్పీకర్‌గా ఉన్న గడ్డం ప్రసాద్ రాజ్యాంగ విలువలు పాటించి పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై వేటు వేసి తమ చారిత్రాత్మక నిర్ణయాన్ని భవిష్యత్తుల తరాలకు పునాది వేయాలన్నారు. పార్టీ ఫిరాయింపులకు తాను వ్యతిరేకం అన్న స్పీకర్ తన బహిరంగ వ్యాఖ్యలకు కట్టుబడి, రాజ్యాంగ విలువలకు గౌరవమివ్వాలన్నారు. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో ఈ నెల 22 లోపు ఈ అంశంపై స్పందించాలని సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసిన స్పీకర్ నుండి ఎటువంటి స్పందన లేదన్నారు. తెలంగాణలో 10 స్థానాలకు ఉప ఎన్నికల రావడం ఖాయమన్న విషయం స్పష్టమవుతుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి గడ్డుకాలమే ఎదురవుతుందని తెలిసి ఈ నిర్ణయాన్ని తాత్సరం చేస్తున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో లంకెపల్లి నాగార్జున, లావ్యుడా శ్రీనునాయక్,బచ్చలకూరి నాగశేఖర్, ఇంజమూరి రాజేష్, ఇంజమూరి రాములు, కొత్త నాగయ్య పాల్గొన్నారు.

# తెల్లరేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం పంపిణీ నిర్ణయం హర్షణీయం



చౌటుప్పల్,మేజర్‌న్యూస్ః రాష్ట్రంలో పేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తెల్లరేషన్‌కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి ఆరు కేజీల చొప్పున సన్నబియ్యం అంద చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలియ చేయడం హర్షణీయమని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, సోషల్‌మీడియా ఇంఛార్జి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ సోమవారం ఒక ప్రకనటలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పింది చేస్తుందని,చేసేదే చెబుతుంద న్నారు.రాజీవ్‌యువ వికాస్ పథకాన్ని ఎస్సీ,ఎస్టీ, బీసీ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువజన కాంగ్రె స్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సోషల్ మీడియా ద్వారా తీసుకవెళ్లాలని కోరారు.

# మున్సిపల్ అధికారులు నోటీసుల జారీ



మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః పట్టణంలోని ఎంపిడివో కార్యాలయానికి మున్సిపల్ అధికారులు సోమవారం నోటీసులు జారీ చేశారు, మున్సిపల్ ఆస్తి పన్నులు బకాయిల వసూలులో భాగంగా అధిక బకాయిలు చాలా కాలం ఉన్నవారికి రెడ్ నోటీసులు జారీ చేస్తున్నారు.ఇటీవల మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్ మున్సిపల్ కమిషనర్ యూసూఫ్‌తో కలిస సమీక్షా సమావేశం నిర్వహించారు.ఆస్తి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బంది,అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా మొండి బకాయిదారుల జాబితాను తయారు చేసిన అధికారులు న్టోటీసులు జారీ చేస్తున్నారు. కాగా ఎంపిడివో కార్యాలయం టాక్స్ రూ.83,06,049 రూపాయలు పెండింగ్‌లో ఉంది.దీంతో మున్సిపల్ అధికారులు ఎంపిడివో కార్యాలయానికి పెండింగ్ బకాయిలు చె ల్లించాలని నోటీసులు జారీచేశారు.

# మార్కెట్ చైర్మెన్‌ను సన్మానించిన బిసి ఫెడరేషన్ కులాల సమితి నాయకులు

తిరుమలగిరి మేజర్ న్యూస్ : సూర్యాపేట జిల్లా తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎల్సోజు చామంతి నరేష్‌ను బిసి ఫెడరేషన్ కులాల సమితి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిసి ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర కోశాధికారి పసుపులేటి కరుణాకర్, బిసి ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి ఎల్సోజు నవీన్‌కుమార్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బిసి కులాలతో అత్యంత వెనకబడిన కులాలను ప్రత్యేకంగా గుర్తించి పదవులను ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయం అని వారు అన్నారు. కష్టపడి పనిచేసే వారికి పదవులు వస్తాయి అనడానికి నిదర్శనం ఈ ఎన్నికని అన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా బిసిలను గుర్తించి 42 శాతం రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ప్రభుత్వం వెంటనే బిసిలకు రాజకీయంలో కూడా ఏబిసిడి వర్గీకరణను వర్తింపజేయాలని కోరారు. అనంతరం డైరెక్టర్లు రాపాక సోమేష్, గాదరబోయిన ఉప్పలయ్యలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, బిసి సంఘం నాయకులు ఎల్సోజు ఉప్పలయ్య, అనంతుల శ్రీనివాస్, దొంతరబోయిన యాదగిరి, కట్కూరి ఉపేందర్, కంబాల రాములు, కొత్తగట్టు యాకయ్య, కాలియా తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం

చింతలపాలెం,మేజర్ న్యూస్ః మండల కేంద్రంలో వేంచేసియున్న ఉమామహేశ్వర ఆంజనేయ దేవాలయం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం దేవాదాయశాఖ ఇన్స్‌పెక్టర్ ఏడుకొండలు, ఆలయ ఈవో లక్ష్మణ్‌రావుల ఆధ్వర్యంలో జరిగింది. ఆలయ ధర్మకర్త గూడెపు వెంకటేశ్వర్లు అంబటి రామకృష్ణారెడ్డిని చైర్మన్‌గా ప్రతిపాదించగా కారింగుల వీరస్వామి బలపరిచారు. ఆలయ ధర్మకర్తలుగా గూడెపు వెంకటేశ్వర్లు, ఎగుటి నాగరాజు, కారింగుల వీరస్వామి, చింతరాల సైదమ్మలు ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ఉద్దేశించి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఉమా మహేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు నర్ల మహేష్‌శర్మ, మోర్తాల సీతారెడ్డి, గుడిసె వెంకటరెడ్డి, దొండపాటి వెంకటరెడ్డి, చంద్రయ్య, నరేందర్‌రెడ్డి, సురేందర్, నాగరాజు, లచ్చిరెడ్డి,సైదులు సిపిఐ నాయకులు వీరబాబు పాల్గొన్నారు.

# ఆశావర్కర్లను అరెస్టు చేయడం సరికాదు

దామరచర్ల,మేజర్‌న్యూస్ః ఆశా వర్కర్లు తమ సమస్యలను తెలియజేయుటకు హైదరాబాద్ కమిషనరేట్‌కు తరలివెళ్తుండగా ఒకరోజు ముందే ఆడవారిని, సిఐటియూ నాయకులను అరెస్టు చేయడం సరికాదని సిపిఐ మండల కార్యదర్శి బైరం దయానంద్ అన్నారు. సోమవారం తలపెట్టిన ఛల్లో హైదరాబాద్ కమిషనరేట్ కార్యక్రమానికి వెళ్తున్న ఆశావర్కర్లు, సిఐటియూ నాయకులను వాడపల్లి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించేంత వరకు సిఐటియూ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామన్నారు.

# శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : పట్టణంలో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శ్రీ అలివేలు మంగపద్మావతి వారల సమేత శ్రీ వెంటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం సుప్రభాతం, గణపతిపూజ, స్వామివారికి పంచామృభిషేకాలు, సహస్త్ర పుష్పార్చన కార్యక్రమం ధ్వజారోహణం,హోమం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నాగిల రామచంద్రం, ఊదరి శంకర్, సభ్యులు యలక నాగరాజు, చింతల ప్రభాకర్‌రెడ్డి, కానుగుల శేఖర్, బత్తుల శ్రీశైలంగౌడ్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, నాంపల్లి శ్రీనివాస్‌గుప్తా,ఆరుట్ల లింగస్వామి, శ్రీనివాస్, నకరికంటి శ్రీశైలం, ఊదరి యాదయ్య, నల్ల గణేష్, బడుగు పద్మ, ఉయ్యాల పల్లవి,ఊదరి మారయ్య, గట్టు పవన్, చెవ్వగోని మహేష్‌గౌడ్, వెంకటచలపతి, చిక్క నరసింహా, భక్తులు పాల్గొన్నారు.

# నారాయణపురం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి



సంస్థాన్ నారాయణపురం మేజర్ న్యూస్ః సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో భూగర్భ జలాలు అడుగంటిపోవడంలో బోర్లలో నీళ్లు లేక వరి చేనులు అన్ని ఎండిపోయి అని బిజెపి రాష్ట కార్యవర్గ సభ్యులు దోనూరి వీరారెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండలంలోని పలు రైతుల వరి చేన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఎటువంటి సాగునీరు ప్రాజెక్టు లేదు కావున మండల వ్యాప్తంగా ఉన్న రైతులందరూ అనాదిగా భూగర్భ జలాల మీద ఆధారపడి వ్యవసాయం చూస్తూ జీవిస్తున్నారు. వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో పోట్టకోచ్చిన వరి పైరు ఎండిపోవడంతో ఆరు నెలలు కష్టపడి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి వరి రైతులందరూ తీవ్ర నష్టాలకు గురువుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నారాయణపురం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి నష్టపోయిన రైతులకు ఎకరాలనికి 30 వేల రూపాయల చోప్పున నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించకపోతే మండలంలోని రైతుల పక్షాన భారతీయ జనతా పార్టీ ఆందోళన కార్యక్రమాఉల చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర నర్సింహ్మా గౌడ్, జిల్లా నాయకులు వంగరి రఘు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్, నారాయణపురం గ్రామానికి చెందిన రైతులు గవ్వల ఆంజనేయులు, బద్దం బాలరాజ్ గౌడ్, కోమిశెట్టి నవీన్, తదితరులు పాల్గోన్నారు.

# ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆర్థిక భద్రతనిచ్చేది సీఎం సహాయనిధి

## కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆర్థిక భద్రతనిచ్చేది, ఆరోగ్య భరోసానిచ్చేది సీఎం సహాయనిధి అని, కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేదల అభివృద్ధికి పాటుపడుతుందని కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన ఒరిగంటి వెంకటరమరాజు కు రూ.60,000, జి. లక్ష్మిమ్మకు రూ. 35,000 సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ రోజువారి కార్యాచరణలో భాగంగా తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజాపాలనలో ప్రజా సంక్షేమనికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందాన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్యంలో తల్లి బోధనల ద్వారా అనేక విషయాలు అవగతమవుతాయి

● డా. అనుపమ్ శర్మ ● వీఎన్ఆర్ విజెఐఈటీలో ఘనంగా వార్షికోత్సవం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాల్యంలో తల్లి బోధనల ద్వారా అనేక విషయాలు అవగతమవుతాయని, వయసు పెరిగే దశలో చుట్టుపక్కల సమాజంలో జరిగే విషయాల పట్ల అవగాహన పెరుగుతుందని డా. అనుపమ్ శర్మ అన్నారు. సోమవారం వీఎన్ఆర్ విజెఐఈటీ కళాశాల 30వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ ఫర్ స్పెషల్ ప్రాజెక్ట్స్, డి ఆర్ డి ఓ, డా. అనుపమ్ శర్మ విచ్చేసి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞాన సముపార్జనలో జాగ్రత్త వహించాలని అన్నారు. విద్యార్థులు ఎల్లప్పుడూ జ్ఞానసముపార్జన దిశగా అడుగులు వెయ్యాలని అన్నారు. అలాగే విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని అన్నారు. మరో అతిథి, బాలానగర్ జోన్ డిప్యూటీ కమీషనర్ అఫ్ పోలీస్, కె. సంజయ్ కుమార్ మాట్లాడుతూ మంచి అలవాట్లు,



ఆలోచనలు, విషయ పరిజ్ఞానం మనిషి ఎదుగుదలకు దోహద పడగలదని అన్నారు. విద్యార్థి దశ జీవితంలో ఎంతో కీలకమైన దశ అని, ఈ దశలో విద్యార్థులు అనవసరమైన విషయాల పట్ల ఆకర్షితులు కాకుండా విద్య పై శ్రద్ధ పెట్టాలని కోరారు. తాను జీవితం లో ఎన్నో ఆటు పోట్లను



ఎదుర్కొని అభివృద్ధిని సాధించానని చెప్పారు. విద్యార్థులు కృషితో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరారు. విజ్ఞాన జ్యోతి జనరల్ సెక్రటరీ, కె. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఎంతో మంది పెద్దల సమిష్టి కృషి వీఎన్ఆర్ విజెఐఈటీ ఆవిర్భావమని అన్నారు. కళాశాల ఎదుగుదలలో ఎందరో వ్యక్తుల సహకారం, కృషి ఉందని అన్నారు. అలాగే అధ్యాపకులు, విద్యార్థుల సహకారం తోనే వీఎన్ఆర్ విజెఐఈటీ ఉత్తమ కళాశాల గా ఎదిగిందని అన్నారు. ప్రిన్సిపాల్, వీఎన్ఆర్ విజెఐఈటీ డా. సీ డి. నాయుడు, డైరెక్టర్ ఫర్ అడ్వాన్స్మెంట్. డా. బి. చెన్నకేశవ రావులు తమ ప్రసంగంలో కళాశాల సాధించిన ప్రగతి గురించి వివరించారు.

# ఘనంగా మిర్యాల రాఘవరావు జన్మదిన వేడుకలు





చందానగర్,మేజర్ న్యూస్ : మిర్యాల రాఘవరావు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు,స్నేహితులు,కార్యకర్తలు ఆయన ఇంటికి చేరుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్, మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, సోమదాసు సత్యనారాయణ రెడ్డి, నరేందర్, విష్ణుమూర్తి, త్రినాధ రావు, దాసరి రంగారావు, అందే శ్రీరామ్ మూర్తి, సత్తిబాబు, నూకల మల్లేశ్వరరావు,, ఆవుల రంగబాబు, తిరుమల రావు, అప్పారావు, సుబ్బారావు, ఎదురుల, అభిమానులు పాల్గొని రాఘవరావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# నాణ్యత, నమ్మకంతో మంచి వ్యాపారం

## రేర్ ఫుట్ వేర్ ప్రారంభోత్సవంలో కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః నాణ్యత, నమ్మకంతో మంచి వ్యాపారం సాగుతుందని వ్యాపారులు వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను అందజేసి గుడ్ విల్ సాధించాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సూచించారు. యువత ఉద్యోగాల కోసం ప్రభుత్వాల పై ఆధార పడకుండా స్వయం ఉపాధితో ఉన్నతులుగా ఎదగాలన్నారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీఓస్‌కాలనీ లేబర్ అడ్డా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రేర్ ఫుట్ వేర్ షో రూమ్‌ను కార్పోరేటర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షో రూమ్ యజమానులు కిషోర్, సంధ్య,తేజ, పవన్, నాయకులు కల్లు విష్ణువర్ధన్‌రెడ్డి, రామ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.




# ఏప్రిల్ 7 నుండి 10 వరకు స్పోర్ట్స్ మీట్

## జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు, మీడియా ప్రతినిధులు, ఉద్యోగులు, సిబ్బందికి క్రీడా పోటీలు

హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, జీహెచ్ఎంసీ ఉద్యోగులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులకు ఏప్రిల్ 7 నుండి 10 వరకు స్పోర్ట్స్ మీట్ నిర్వహించనున్నట్లు స్పోర్ట్స్ అదనపు కమీషనర్ యాదగిరి రావు తెలిపారు. ఇట్టి ఈవెంట్లో 150 మంది కార్పొరేటర్లు, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, జీహెచ్ఎంసీ ఉద్యోగులు/సిబ్బందికి మహిళలు, పురుషుల కేటగిరి లో వివిధ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ క్రీడా పోటీలు విక్టరీ ప్లే గ్రౌండ్, ఉప్పల్ స్టేడియంలో 07-04-2025 నుండి 10-04-2025 వరకు ఉదయం, సాయంత్రం సెషన్లలో జరుగుతాయని పేర్కొన్నారు. అన్ని లీగ్ మ్యాచ్లు 09-04-2025 నాటికి పూర్తి చేయడం జరుగుతుందని, ఫైనల్స్ 10-04-2025 న జరుగుతాయని తెలిపారు.

★**నిర్వహించు క్రీడల వివరాలు: ...** క్రికెట్ (పురుషులు) గ్రా ట్రైనింగ్ సెంటర్ గ్రౌండ్, ఫతుల్లా గూడ, నాగోల్ కబడ్డీ (పురుషులు) విక్టరీ ప్లే గ్రౌండ్ వాలీబాల్ (పురుషులు) విక్టరీ ప్లే గ్రౌండ్ ,చెస్ (పురుషులు మహిళలు) విక్టరీ ప్లే గ్రౌండ్ షటిల్ బ్యాడ్మింటన్ (పురుషులు మహిళలు) ఉప్పల్ ఇండోర్ స్టేడియం, మ్యూజికల్ చెయిర్ (మహిళలు) విక్టరీ ప్లే గ్రౌండ్ . టెన్నికాయిట్ (మహిళలు) విక్టరీ ప్లే గ్రౌండ్. క్యారమ్స్ (పురుషులు మహిళలు) విక్టరీ ప్లే గ్రౌండ్. లెమన్ స్పూన్ రేస్ విక్టరీ ప్లే గ్రౌండ్, అథ్లెటిక్స్ విక్టరీ ప్లే గ్రౌండ్, ఆయా క్రీడల్లో గెలుపొందిన విజేతలకు టీంలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు, సర్టిఫికెట్స్ అందజేయడం జరుగుతుందని తెలిపారు.

మొదటి బహుమతి ఛ10,000 , రెండో బహుమతి ఛ6,000, మూడో బహుమతి ఛ3,000 అందజేస్తారని తెలిపారు. ఆయా క్రీడల్లో ఆసక్తి గలవారు స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం లో పాల్గొనాలని సూచించారు.

# టెన్త్ విద్యార్థులకు మజ్జిగ, వాటర్ బాటిల్స్ అందజేసిన చేపూరి శంకర్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః మండుతున్న ఎండలతో అల్లాడుతు పదవ తరగతి పరీక్ష రాస్తున్న విధ్యార్దులకు మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ మజ్జిగ, వాటర్ బాటిల్స్ అందజేస్తు తన సేవా తత్పరతను చాటుకున్నారు. నిరంతరంంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న శంకర్ ప్రతి సంవత్సరం మాదిరిగా పదవ తరగతి విధ్యార్దుల దాహార్తిని తీర్చడానికి వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. సోమవారం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ సాహెబ్‌నగర్ ప్రభుత్వ పాఠశాల వద్ద పరీక్షల రాసి బయటకు వచ్చిన సుమారు 3 వందల మందికి ఆయన వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. పరీక్షలు రాస్తున్న విధ్యార్దులు ఎలాంటి ఆంధోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమానికి సహకరించిన సుజాత రామక్రిష్ణకు శంకర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యోగిత కిరణ్, చేపూరి సునీత తదితరులు పాల్గొన్నారు.

# సీతారాంబాగ్‌లోని గోశాలను సందర్శించిన కాశికి చెందిన పలువురు సాధువులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మహాకుంభ మేళానుంచి అవహామ్ ఆఖాఢాకు చెందిన మహాయోగి స్వామి పవన్ గిరిజీ మహరాజ్,నాగ్ బాబా మహేంద్ర గిరి తమ శిష్యులతోకల్సి నగరంలోని సీతారాంబాగ్‌లోగల గోశాలను సందర్శించారు. ఈ సందర్భంగా గోశాల నిర్వాహకులు సాధు మహరాజ్‌లకు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లవ్ ఫర్ కౌ ఫౌండేషన్, అఖిల భారత్ హిందూ మహాసభ,జగన్నాథ్‌స్వామి మఠ్,ఓం పీఠంద్వారా సాధు మహరాజ్‌లకు ఘన స్వాగతం పలికి,సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమలేష్ మహరాజ్, రిధేష్ జాగిర్దార్,వెంకటేష్ గుప్తా,పి.బాలకృష్ణ తదితరులు సాధువులకు ఘనంగా సత్కరించారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్

## - ప్రమోద్ కుమార్





భువనగిరి, మేజర్‌న్యూస్ : గాంధీ, అంబేద్కర్‌ల ఔచిత్యంపై ప్రజల అవగాహన కల్పించేందుకు జై బాపు, జై బీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం, అశ్వరావుపేట, నియోజకవర్గాల రాష్ట్ర కోఆర్డినేటర్, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్. భద్రాచలం, అశ్వరావుపేట నియోజకవర్గాల్లో, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ ఇచ్చిన పిలుపుమేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పేరుతో ప్రతి గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర చేపట్టాలని కోరుతూ ఆదివారం ప్రిపరేషన్ మీటింగ్, సన్నాహాక సమావేశం ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని పలు సూచనలు చేసిన భద్రాచలం, అశ్వరావుపేట నియోజకవర్గం రాష్ట్ర కోఆర్డినేటర్ పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ జై బాబు జై భీమ్ జై సవిధాన్ 1925 అధ్యక్షుడు అయ్యాడు. నేటికి 100 సంవత్సరాలు అయింది. వారిని స్మరించుకుంటూ స్వాతంత్రం తెచ్చిన బాపుని, అంబేద్కర్‌ని అవమానపరిచిన రాజ్యాంగం రాసి 70 ఏళ్ల స్వతంత్ర చెక్కుచెదరకుండ ప్రపంచంలోనే పేరు గాంచిన రాజ్యాంగ నిర్మాతను నిండు సభలో అవమానపర్చిన అమిత్ షా ఆయన అవన్నీ నీలనా చెయ్యడాన్ని ప్రజలను చైతన్యం చేసి రాజ్యాంగాన్ని రక్షించుకోవడం కోసం గ్రామ గ్రామాన అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు జై బాపు జై భీమ్ జై సవిధాన్ కాపాడుకోడం కోసం గ్రామ గ్రామంలో ఇంటింటికి వెళ్లి స్వాతంత్ర పోరాట చరిత్రని యువకులకు విద్యార్థులకు తెలపడమే మన బాధ్యత ఇది ఆనాటి స్వాతంత్ర పోరాటం బ్రిటిష్ ఎలా ఇబ్బంది పెట్టారో ఈనాడు బిజెపి ప్రభుత్వం మోడీ అమిత్ షా కూడా పేదవారిని మనుమార్తం కలుపుతారు.కాబట్టి దాన్ని వ్యతిరేకిస్తూ ప్రజలను చైతన్యం చేసి రాహుల్ గాంధీని ప్రధాని చేసేవరకు రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ పిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేస్తున్న కార్యక్రమాలు కూడా ప్రజల్లో తీసుకెళ్లాలని కోరారు. డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో భారతదేశంలో మొట్టమొదటిగా పాదయాత్ర చేసి తెలంగాణని ముందు వరుసలో ఉంచుతానని అన్నారు. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ రాష్ట్రంలో పాదయాత్ర చేసి ముందు వరసలో ఉంచుతానని అన్నారు. ఎంపీ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మారుద్దామని కుట్రలు చేస్తున్నది ప్రజలను చైతన్యం చేసి రాజ్యాంగాన్ని కాపాడు కుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామ సాయి రఘురాం రెడ్డి, కారం వెంకటయ్య, ఎమ్మెల్యే పాయం వెంకటేష్, డిసిసి ప్రెసిడెంట్ వీరయ్య, కోరం కనకయ్య, రవిశి రెడ్డి, నాగ సీతారాములు, శ్రీనివాస్, శీను, ఎర్రటి కోటేశ్వరరావు, చీకటి కార్తిక్, సురేష్, నరసింహ రావు, మహమూద్ ఖాన్, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# పల్లెర్ల అంగన్‌వాడి కేంద్రంలో స్వపరిపాలన దినోత్సవం

భువనగిరి, మేజర్‌న్యూస్ : ఆత్మకూర్(యం) మండలంలోని పల్లెర్ల గ్రామం పరిధి లో గల అంగన్ వాడి సెంటర్ - 3 లో సోమవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. చిన్నారులు ఒక్కరోజు ఉపాధ్యాయుల వేషాధారణలో అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ మేడి మాధవి, అంగన్ వాడి హెల్పర్ ఎల్లమ్మ, అంగన్‌వాడి కేంద్ర చిన్నారులు, వారి తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.



# స్వర్ణగిరిలో వైభవంగా శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మ వారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ఠ దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయు డైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమ ధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# మాదక ద్రవ్యాలు, కల్తీని నివారించాలి

## - భూక్య సంతోష్ నాయక్

భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా నూతనంగా వచ్చిన డీసీపీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీ అక్షాన్ష్ యాదవ్‌ని మర్యాదపూర్వంగా కలిసి సన్మానించిన, లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు, ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలను సమన్యాయం చేయాలని, మాదకద్రవ్యాలు, కల్తీనీ నివారించాలని, జిల్లాలోని మోడల్ స్కూల్ వద్ద సాయంత్రం వేళలో పెట్రోలింగ్ నిర్వహించాలని, పోలీస్ స్టేషన్లో సత్వారా న్యాయం జరిగే విధంగా చూడాలని, జిల్లాలోని వివిధ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను చట్టబద్ధంగా పరిష్కరిస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్ గిరిజన విద్యార్థి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరుణ్ నాయక్, సమూదర్ నాయక్,శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

## - కల్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్దిదారులకు చెక్కుల పంపిణి



మునుగోడు, మేజర్‌న్యూస్ : పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంమని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్బంగా మండలానికి చెందిన 86 మంది లబ్ధిదారులకు 8 లక్షల 66 వేల 9 వెల 976 రూపాయల విలువగల కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణి చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమన్నారు. రాష్ట్రంలోని నిరుపేద వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. త్వరలో జరుగబోయే కేబినెట్ విస్తరణలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటీ నారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నా రెడ్డి, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, తహసీల్దార్ ఏమ్.నరేందర్, ఆర్.ఐ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మునుగోడు పట్టణ అధ్యక్షుడు ఆరెళ్ల సైదులు, మాజీ సర్పంచ్ లు మిర్యాల వెంకటేశ్వర్లు, జాల వెంకన్న, మాధగోని రాజేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు పాల్వాయి జితేందర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ మేకల మల్లయ్య, ఆనగంటి కృష్ణ, జిట్టగోని యాదయ్య, జెనిగల సైదులు పాల్గొన్నారు.

# బొడ్డు పార్వతమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన పలువురు నాయకులు

మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు పట్టణ కేంద్రానికి చెందిన తాజా మాజీ ఎంపీటీసీ-1 బొడ్డు శ్రావణి నాగరాజు మాతృమూర్తి బొడ్డు పార్వతమ్మ ఆదివారం గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, మునుగోడు మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం బొడ్డు పార్వతమ్మ పార్థివ దేహన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు తాజా మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, చండూరు మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి వెంకన్న, ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పందుల మల్లేష్, మునుగోడు బిసి సంఘం మండల ప్రధాన కార్యదర్శి బొల్లం సైదులు యాదవ్, మారగోని అంజయ్య గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పందుల పర్వతాలు, నల్లగంటి మల్లేష్, గాదపాక ప్రభాకర్, పందుల అశోక్ సునీల్ సులేమాన్, మాధగోని నరేందర్, పోలే రాజు పాల్గొన్నారు.

